
ఆ రోజు రెండో శనివారం. ఆయనకెట్లాగూ సెలవు రోజే కదా అని కాస్త ఆలశ్యంగా వంట మొదలెట్టాను. కూర తరుగుతూంటే వాకిట్లోంచి 'అమ్మా.... అన్నపూర్ణమ్మ తల్లీ' అని వినిపించింది.

నన్నందరూ 'పూర్ణా.... పూర్ణా' అని పిలవడమే కాని పూర్తి పేరు పెట్టి పిలిచేవాళ్ళు చాలా తక్కువ మంది. ఆ వచ్చింది ఎవరై వుంటారా అని వెళ్ళి చూశాను. బయట ఎవరో ఇద్దరు అపరిచిత వ్యక్తులు నిలబడివున్నారు. ఒకామె - గంగాభాగీరథీ సమానురాలు. రెండవ ఆమె - కుంకుమ శోభితురాలు.

వాళ్ళిద్దరూ నా వైపు తేరిపార చూడసాగారు. "నేనేనండీ అన్నపూర్ణని.... ఏంకావాలి" అన్నాను.

"నాకు తెలుసమ్మా.... నువ్వే అన్నపూర్ణవని. ఆ ముఖం ఎంత కళకళలాడిపోతోందని.... ఏం లేదమ్మా.... మాది గుర్రం గుట్ట - ఈమెది గాడిద మెట్ట. ఇద్దరం బస్సులో కలిశాం. వరంగల్లు పోదామని స్టేషనుకి వెళ్ళాము. రైలు నాలుగ్గంటలు లేటట. అసలు యివాళ వెళుతుందో లేదో చెప్ప లేమన్నారు. అందుకే కాబోలు 'రైళ్ళ రాకడ....



ఎప్పుడూ అలాగే పిలుస్తున్నారు అందరూ. ఇంతకీ మీరెవరు?" అన్నారాయన కాస్త కటువుగా.

పాపం వాళ్ళిద్దరూ నొచ్చుకున్నారనిపించింది నాకు. అందుకే ఆయన్ని పక్కకి తీసుకెళ్ళి వాళ్ళు చెప్పిందంతా చెప్పాను. మామగారొస్తే ఎట్లాగూ చుట్టరికం తెలుస్తుంది కదా ఓపిక పట్టమని చెప్పాను. వాళ్ళకి నా పేరు తెలిసి ఆయన పేరు తెలియక పోయేసరికి నాకెంతో గొప్పగా అనిపించింది.

"సరే .... నీ అవస్థేదో నువ్వుపడు" అని అవతలి గదిలోకి వెళ్ళిపోయారు ఆయన.

ఆ తర్వాత వాళ్ళకి స్నానాల గది చూపించి వంట ప్రయత్నంలో పడ్డాను. ఇంతలో గంగా — "అమ్మా.... పోస్టుందా?" అనడిగింది.

"పోస్టు యిప్పుడు రాదండి .... మధ్యాహ్నం పన్నెండు గంటలకి" అన్నాను.

"పోస్టంటే పళ్ళు తోముకుంటారు చూడమ్మా అదీ...." అంది విడమరచి చెబుతూ. నాకు నవ్వాగ లేదు. నవ్వితే ఏమనుకుంటారోనని ఆపుకుని పేస్ట్ యిచ్చాను.

# అతిథి దేవుళ్ళు

ప్రాణం పోకడ తెలియదన్నారు' అంది గంగా భాగీరథి.

"సరే ఈ మాత్రం దానికి హోటళ్ళు, సత్రవులు ఎందుకు.... మన పూర్ణానందానికి తెలిస్తే (పూర్ణానందం అంటే మా మావగారు లెండి) బాధపడతాడు అని యిలా వచ్చాం" అంది కుంకుమ శోభితురాలు.

అప్పటికి వాళ్ళు మామగారి తాలూకు బంధువులై వుంటారని అర్థమైంది నాకు. "రండి.... లోపలికి రండి" అన్నాను పక్కకి జరుగుతూ.

"పూర్ణానందం లేడా అమ్మాయి?" అంది గంగా భాగీరథి.

"లేరండి. పొరుగూరు వెళ్ళారు. వచ్చే టైమయింది" అన్నాను.

"ఇంట్లో ఆడకూతురువి నిన్నొక్కదాన్ని విడిచి వెళ్ళాడా...." అంది గం. భా. స. చనువుగా కసురుతూ.

వీళ్ళెవరో.... ఎట్లా బంధువులో నాకు తెలియడం లేదు. ఆయనకేమైనా తెలుస్తుందేమోనని అనిపించింది. "లేదండీ.... వారి అబ్బాయి వున్నారు. పిలుస్తాను" అన్నాను.

"అబ్బాయి, అంటే నీ మొగుడేనా" అంది కుం. శో.

సమాధానంగా చిరునవ్వు నవ్వాను. "అబ్బ.... ఎంత సిగ్గొచ్చిందే నీకు" అంటూ బుగ్గమీద పొడిచింది గం. భా. స.

ఈ అలజడికి 'ఎవరూ' అంటూ ఆయన రానే వచ్చారు.

"ఏరా నాయనే .... ఇంత గుంటడప్పుడు చూశాను. ఎంత ఎదిగిపోయావురా" అంది కుంకుమ మా ఆయన్ని చూడగానే.

"అప్పట్లో నిన్ను 'చంటోడా' అనేవారు. యిప్పుడేమని పిలుస్తున్నార్రా.... అట్లాగేనా" అంది గం. భా. స.

మా ఆయన్ని 'చంటోడా' అని పిలిచేవాళ్ళని తెలియగానే నాకు నవ్వు ముంచుకు వచ్చింది. ఆయన నా వైపు ఉరిమి చూశారు.

"నా పేరు క్రిష్ణమూర్తి. అప్పుడూ యిప్పుడూ

స్నానపుట్టం ముగించి యిద్దరూ పూజకి ఉపక్రమించారు. వారికేం కావాలో అని అటువైపు వచ్చిన నన్ను చూడగానే "అమ్మా .... ఒక్క సిల్కు చీర వుంటే ఇవ్వమ్మా .... మడి గట్టుకుంటాను. పట్టుదైనా పర్వాలేదనుకో" అంది గం. భా. స. ఇక తప్పుతుందా అని చీర యిచ్చాను.

పూజకు కూర్చోబోతూ మళ్ళీ పిలిచింది గంగ— "ఏమిటి?" అని అడిగాను.

"ఒక యాప్పుల్లంటే ఇవ్వమ్మా" అంది.

వేప పుల్ల ఎందుకో తెలియక ఆశ్చర్య పోయాను. "ఇప్పుడేగా మొహం కడుక్కున్నారు" అన్నాను.

నాకు అర్థం కానందుకు విసుక్కుంటూ "దాన్నే సోపంటారమ్మా" అన్నది గంగ.

ఉహూఁ.... ఈసారి ఫలితం శూన్యం. "ఇప్పుడేగా సోప్‌తో స్నానం చేశారు. మళ్ళా సోప్ దేనికి" అని అడిగాను.

"పోసీ కోలా వుంటే యివ్వమ్మా — సరి పెట్టుకుంటాము" అంది కుంకుమ.

'ఆవిడ భాషా పరీక్ష అయింది యిక ఈవిడ మొదలు పెట్టింది కాబోలు' అనుకుని "వాటితో ఏం చేస్తారు" అని అడిగాను.

"అయ్యో .... అదేమిటమ్మా భక్తి .... ముక్తి అన్నారు. భగవంతునికి నైవేద్యంగా ఏదైనా ఫలం పెడదామని" అంది కుంకుమ.

అప్పటికి నా 'మట్టి' బుర్ర కర్థమైంది వాళ్ళ భాషా పటిమ.

యాప్పల్లు, సేపు అంటే యాపిల్ అని, కోలా అంటే అరటిపండని. అయినా ఈ పర భాషా పరిజ్ఞానం మూల నున్న ముసలమ్మవరకు ప్రాకినందుకు నవ్వుకున్నాను.

వాళ్ళు 'భజియింపవే మనసా....ఎంత పాపకారివే నీవు గడుసా' అని ఆరున్నొక్క రాగంలో అందుకుని పూజయిందనిపించారు.

అంతసేపూ అవతలి గదిలో వున్న మావారు గొణుగుతూనే వున్నారు. ఆయనకి సర్ది చెప్పడానికి నా తలప్రాణం తోకకి వచ్చింది.

మడివంట కాబట్టి వంటకి కావలసినవి ఇవ్వబోతూంటే గం. భా. స "అమ్మా...ఒక్క రెండు శేర్ల బియ్యం, అర్థశేరు పప్పు, అందులోకి ఆనపకాయ, కాస్త చారులోకి టమోటాలు" అని "అయ్యో....ఈ రోజు శనివారం కదూ... ఒంటిపూట భోజనం తల్లీ....కొంచెం దోసకాయ, వంకాయ కలిపి బండపచ్చడి చేసుకుంటాం. చింతపండు, నూనె కొంచెం ఎక్కువ ఇవ్వమ్మా. పులిహోర కలుపుతాను ఆ చేత్తోనే. ఇహ...పెరుగు, నెయ్యి అబ్బాయిని పంపించి తెప్పించమ్మా.... దేవుళ్ళాడుతూ వచ్చిన అతిధులం. అలా లేదనకూడదు" అంది.

ఆయన మొదట ససేమిరా వెళ్ళనన్నారు. చివరకి నేను బోరగా వెళ్ళక తప్పింది కాదు. మొత్తానికి ఎట్లాగైతేనేం వంట పూర్తయిందనిపించి "బ్రేవ్" మని త్రేన్చారు.

"అమ్మాయ్....ఇది బెంగళూరు సిల్కే కదూ... నీ పేరు చెప్పుకుని మడి కట్టుకుంటాను తల్లీ" అంది గం. భా. స చీర విప్పకుండానే. అసలే ఆవిడ నోరు మంచిదికాదాయె. ఎందుకొచ్చిన గొడవ అని వూరుకున్నాను.

వాళ్ళు కాస్త కునుకు తీశారో లేదో బయట టాక్సీ ఆగింది. ఉలిక్కిపడి లేచి కూర్చున్నారిద్దరూ. "అమ్మాయ్....ఎవరే ఆ వచ్చింది?" అంది కుంకుమ.

"మామగారై వుంటారు" అంటూ చూడడానికి బయటకి వెళ్ళాను.

నే వచ్చేసరికి వాళ్ళిద్దరూ "బండికి టైమైపోయింది" అంటూ బయద్దేరడానికి ఉద్యుక్తులయ్యారు.

"మామగారొచ్చేశారు" అన్నాను.

"ఆ....ఆఁ....చూస్తాంగా" అంటూ మూటా ముల్లెతో సహా గుమ్మం వైపు వెళ్ళారు. నేను వాళ్ళ వెనకే వెళ్ళాను. మా ఆయనా నా వెనకే వచ్చారు.

అంతవరకూ టాక్సీలో ఎవరో స్నేహితుడితో మాట్లాడుతున్న మా మామగారు టాక్సీ దిగి తనకెదురుపడిన యిద్దరు 'అతిథుల్ని' చూసి ఆగారు. ఆయన తమవైపు చూడగానే కంగారు కంగారుగా వీధిలోకి పరుగెత్తారు గం. భా. స. కుం. శో. నేను అయోమయంగా చూస్తూండిపోయాను.

"ఎవరమ్మా వీళ్ళు" అన్న మామగారి ప్రశ్న వినిపించి ఉలిక్కిపడ్డాను.

"మీ బంధువులని చెప్పారు....".

"అయితే నన్ను చూసి ఎందుకు పారిపోతున్నారు? అయినా వీళ్ళని ఎప్పుడూ చూసినట్లు లేదే."


నేను తెల్ల మొహం వేసి మా ఆయన కేసి చూశాను. మా ఆయన నావైపు ఎగతాళిగా చూస్తూ "అన్నపూర్ణమ్మ తల్లీ అని వాళ్ళు యధాలాపంగా పిలవగానే మురిసిపోయావు. అతిధులు— దేవుళ్ళతో సమానం అని సకల మర్యాదలు చేశావ్—చివరికి నీ చీర కాస్తా పట్టుకుపోయారు చూశావా" అన్నారు.

"మొత్తానికి బ్రతక నేర్చినవాళ్ళు. నేనుండి వుంటే మరోలా నాటకం ఆడి వుండేవారమో" అంటున్న మామగారి వైపు చూడగానే 'సరే నా పేరు యాధాలాపంగా కలిసిందనుకుంటే మరి మామగారి పేరెలా తెలిసింది వాళ్ళకి' అన్న సందేహం వచ్చింది. ఆ మాటే అన్నాను.

"నాకూ యిప్పుడే తట్టింది. ఇదిగో యిటు చూడు" అన్నారు మా వారు.

కాంపౌండ్ గేటుకి 'పూర్ణానందరావు' అని తెలుగులో పెద్ద అక్షరాలతో వున్న నేమ్ ప్లేట్ నన్ను వెక్కిరించింది.

—'అనామిక'



### సవరణ

"పోయిన డిసెంబర్ సంచికలో ఇచ్చిన 'ముఖ్యద్వారానికి అందమైన అలంకారం' వివరణలో ఒక పొరపాటు జరిగినందుకు విచారిస్తున్నాము. గుమ్మం వెడల్పుకు వుండే కర్ర తీసుకున్న తర్వాత, దానికి 90 రంధ్రాలు చెయ్యాలని రాశాము. అవి కర్రకు సగం వరకే. తక్కిన సగంలో మరో 90 వడతాయి. అంటే 180 రంధ్రాలుండాలి. పూసల జాబితా ప్రకారం ఎడమవేపు నుంచి పూసలు ఎక్కించుకుంటూ వస్తే, మధ్య వరకే వస్తాయి. ఆ తర్వాత కుడివేపు నుంచి కూడా అదే విధంగా అదే జాబితా ప్రకారం ఆరంభించి పూసలు ఎక్కించుకుంటూ రావాలి. అప్పుడు గాని పూర్తి కాదు. పోతే, జాబితాలో ఇచ్చిన 21 వ వరసలో తె-7, ము. ఆ 2 అన్న తర్వాత "తె. 2" వుండాలి. ఇది అచ్చులో లేదు. అలాగే 24 వ వరసలో "...ము. ఆ 1, తె. 6" అన్నది సరిగ్గా అచ్చుకాలేదు. పొరపాటుకు చింతిస్తున్నాము."

—ఆర్. రామలక్ష్మి